

కొనసాగుతున్న కంటివెలుగు

నవతెలంగాణ-గండీడ్

కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని లింగాయపల్లి గ్రామ సర్పంచ్ దోమ వెంకటయ్య అన్నారు.సోమవారం లింగాయ్యపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కంటి సమస్యలు నిర్లక్ష్యం చేయకుండా 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోమ వెంకటయ్య,ఉప సర్పంచ్ ఆశన్న,బీసీ విద్యార్థి సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు దోమ వెంకటేష్,వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్,వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,దోమవెంకటయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 21 మార్చి 2023



మారని పాలమూరు బతుకులు

- వర్షాధారమే జీవనాధారం,
- బోరుబావుల ద్వారానే సాగు
- ఉమ్మడి జిల్లా నుండి 10 లక్షలు
- ఒక మహమ్మదాబాద్ నుండే 10 వేల మంది వలస
- కానరాని డబల్‌బెడ్ రూములు, రుణమాఫి





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం వికారాబాద్ జిల్లాకు సమీపాన ఉంటుంది. ఇదేమండలంలో గ్రామం నంచర్ల ఉంది. 4500 ఎకరాల సాగు భూమి ఉంది. ఇక్కడ మొత్తం 9వేల జనాభా, 3200 మంది ఓటర్లు ఉంటారు.ఈ గ్రామంలో ఫించన్లు 450 వస్తు న్నాయి. ఇంకా 200 మంది అర్హులు ఫించన్ కోసం ఎదురు చూస్తున్నారు.15 ఏండ్ల క్రితం అప్పటి ప్రభుత్వం 430 ఇండ్లు నిర్మించి ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత డబల్‌బెడ్ రూములు ఒక్కటైనా ఇవ్వలేదు.200ల మంది పెంకు,బండల ఇళ్లలో నివసిస్తున్నారు.ఇళ్ల లేనివారు ఇంకా 50 మందికి పైగా ఉన్నారు. ఈ గ్రామం నుండి 1000 మందికి పైగానే వలసలు పోయారు. మద్ది గుంట అంజలయ్య దళితుడికి ఐదు గుంటల భూమి మాత్రమే ఉంది. కుటుంభ పోషన కరు వయ్యి ఇంటికి తాళం వేసుకొని ముంబాయి పోయాడు. మాదే సాయన్న సైతం ఉపాధి లేక వలసలు పోయాడు. ఒకప్పుడు ఈ గ్రామం దొరల ఏలుబడిలో ఉండేది. ఊరు చుట్టూ కోట ఉండేది. ఇప్పటికీ కోట అనవాళ్లు మనకు కనిపిస్తాయి. దొరలకు వేల ఎకరాల భూమి ఉండేది. కాలక్రమేన భూము లన్నీ ప్రభుత్వకు అప్పజెప్పారు. 40 ఏళ్లు ఏకదాటిగా సర్పం చుగా దొరలే పాలించారు. ఈ గ్రామానికి సాగునీటి సౌకర్యం లేక పంటపొలాలు బీడు భూములుగా ఉన్నాయి. ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయరు ఏర్పాటు చేస్తామని ఇప్పుడు మాట మార్చి సాగు నీరు రాకుండ చేశారు. దీంతో ఈ ప్రాంతానికి సాగునీరు శాశ్వితంగా రాకుండా చేశారని తెలిపారు.

ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి .. పేదల బతుకులు మారడం లేదు.ఖరీఫ్‌లో వర్షం వస్తేనే పంటలు సాగయ్యేది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా...నేటికి పెంకు, బండల ఇళ్లు తప్ప పక్కా నివాసాలు కానరావడం లేదు. కంపెనీల ద్వారా ఉపాధి లబిస్తోందని కేంద్రం ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. ఉమ్మడి జిల్లా నుంచి నేటికీ 10 లక్షల మంది వలసలు పోతుంటే ఒక మహమ్మదాబాద్ మండలం నుంచి 10 వేల మంది పూనె, ముంబాయి, హైదరాబాద్ నుండి వలసలు పోతున్నారు. సామాజిక వివక్ష నేటికి జిల్లాలో కనిపిస్తోంది.కానా కపడా , మకాన్ లేక ప్రజలు పడుతున్న బాదలు వర్ణనాతీతం.



అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిండం లేదు



మేము నంచర్ల గ్రామం నుండి రెండు పర్యాయాలు సర్పంచుగా గెలిచాం. అయితే కేంద్రం గాని రాష్ట్ర ప్రభుతం గాని అభివృద్ధికి సహకరించడం లేదు. అయినా.. ఉన్న నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజి, వీది దీపాలు, జిపి కార్మికుల వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించడానికి ప్రయత్నం చేస్తున్నాం. కేంద్రం అవలంబిస్తున్న విధానాలు లౌకిక తత్వానికి గొడ్డలిపెట్టుగా మారింది. ఈసందర్భంగా సీపీఐ(ఎం) చేపట్టిన జాతాకు మేము సంపూర్ణ మద్దతు తెలిపుతున్నాం.

అనుసూయమ్మ, కొత్తమున్నూరు. నంచర్ల, మహమ్మదాబాద్ మండలం

పాలమూరుకు శాశ్విత కరువు నివారణ చర్యలు చేపట్టాలి



ఉమ్మడు జిల్లాలో కరువుతో విలవిలలాడేది పాల మూరు జిల్లా. ఇక్కడ ఎటువంటి సాగు నీటి వనరులు లేవు. వర్షాధారం మీదనే ఆధారపడి సాగు చేసు కోవాల్సి ఉంటుంది. అందుకే జిల్లా నుండి రెండు లక్షల మందికి పైగానే వలసలు పోతు న్నారు.ఎటువంటి సాగునీటి వనరులు లేని మహమ్మదాబాద్ మండలంలో కరువు విలయ తాండవం చేస్తోంది.

కడియాల మోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

- సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఐక్యతాపౌండేషన్ చైర్మన్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు నేలమట్టం అయ్యింది. బల్సుల పల్లి గ్రామ రాసితండకు చెందిన అర్ష కుమారుడు భూపాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఐక్యతా పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కంకుల నేల రాలాయని మాకు సమీప ప్రజలు చెప్పగా పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడికి వచ్చి చూడగా హృదయ విధారకరమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. ముఖ్యంగా పంట సాగుకు రూ. 60 వేల ఖర్చు అయ్యిందని, 95 క్వింటాళ్ల దిగుబడి రావల్సి ఉందన్నారు. రైతులకు బరోసా కల్పించడానికి ఐక్యత పౌండేషన్ నుండి ఆర్థిక సహాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట ఐక్యత పౌండేషన్ డెరెక్టర్లు, రైతులు ఉన్నారు.

ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి



నవతెలంగాణ- మిడ్జిల్

ప్రజలందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండలంలోని వాడియాల గ్రామపంచాయతీలో గ్రామసభకు ఆమె ముఖ్య పాల్గొని మాట్లాడారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో గ్రామంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తా మని తెలిపారు. గ్రామంలో సమస్యలుంటే గ్రామపంచాయతీ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. రాజకీయా లకతీతంగా ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తు న్నారని, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికా రులు కూడా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మధు కుమార్, వార్డు మెంబర్లు సుకుమారు, నాగమ్మ టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు వెంకటయ్య, గ్రామస్తులు, మల్లేష్, యాదయ్య పాల్గొన్నారు.

25న అఖిలపక్ష బంద్



నవతెలంగాణ - తిమ్మాజీపేట

ఈనెల 6న అమ్రాబాద్ మండలం మున్ననూర్ లోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న నికిత అనే విద్యార్థిని హతమార్చి ఆత్మహత్యగా చిత్రీకరించిన వారిని కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ బహదూర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న అఖిలపక్ష నాయకులతో కలిసి ప్రధాన రహదారిపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ తోపాటు అఖిలపక్షం ఆధ్వర్యంలో ఈ నెల 25న జిల్లా కేంద్రంలో బంద్ ను అందరూ హాజరై విజయవంతం చేయాలన్నారు. నికిత అనే 7వ తరగతి చదువుతున్న అమ్మాయిని అదే పాఠశాలలో ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నవారు తీవ్రంగా దాడి చేసి హతమార్చి ఆత్మహత్యగా చిత్రీకరించారన్నారు. ఇ విషయంపై తల్లిదండ్రులు అక్కడున్న స్థానిక ప్రజాసంఘాల నాయకులు ప్రిన్సిపాల్ ను సంప్రదించగా నికిత తన వ్యక్తిగత కారణంగానే ఆత్మహత్యకు పాల్పడిందని ప్రిన్సిపాల్ తెలిపారు. దీనిపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తూ మా పాపను కచ్చితంగా హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఫిర్యాదు చేశారన్నారు. నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దానం బాలరాజ్ దేవస్వామి మాధవులు సిపిఐ నాయకులు కాజా ఉన్నారు.

సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలి

తెలకపల్లి : రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని జాతీయ వ్యవసాయ శాస్త్రవేత్తలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అనంత సాగర్ గ్రామంలో వ్యవసాయ విద్యాలయం పాలెం వారి ఆధ్వర్యంలో వేరుశనగ డిగ్గర్ తో పంట కోత అనే అంశం పైన రైతులకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వేరుశనగ జాతీయ వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం సభ్యులు పాల్గొని రైతులతో వేరుశనగ పంట వివరాలను కావలసిన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. వేరుశనగ పంటలో యాంత్రీకరణ చాలా అవసరమని ఈ దిశగా పని చేస్తున్నందుకు ప్రాంతీయ పరిశోధనా స్థానం, పాలెం వారిని అభినందించారు. వేరుశనగలో కొత్త రకాలను సాగు చేసుకోవాలని ఖర్చు తగ్గిచే దిశగా వ్యవసాయం సాగాలని, సేంద్రీయ వ్యవసాయం వైపు దృష్టి సారించాలని సూచించారు. అనంతరం వేరుశనగ డిగ్గర్ తో పంట కోత విధానం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జాతీయ శాస్త్రవేత్తల బృందంతో పాటు పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం సహ పరిశోధనా సంచాలకులు ఎం. మల్లారెడ్డి, నూనె గింజల ప్రధాన శాస్త్రవేత్త ఎస్. వాణిశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు ,ఆర్.ఏ.ఆర్. ఎస్. శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

తిమ్మాజిపేట : మండలంలోని అవంచ గ్రామంలో సోమవారం రావేప్ విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో చిరుధాన్యాలు వాటి నిలువల ప్రాముఖ్యత విలువలు తదితర అంశాలపై గౌరవప్రదమైన ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వివిధ విభాగాలకు చెందిన నైపుణ్యాలను ఉపయోగించి పాత వస్తువులతో గృహ అలంకరణకు సంబంధించిన వస్తువులను తయారు చేసి ప్రదర్శన నిర్వహించారు. అలాగే కుట్లు అల్లికలు బ్లాక్ ప్రింటింగ్ ఎంబ్రాయిడింగ్ వివిధ విభాగాలకు చెందిన చాట్లను అతికించి వాటి గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే ఫుడ్ అండ్ న్యూట్రిషన్, చిరుధాన్యాలతో తయారు చేసిన వంటలను వాటి నిలువ పద్ధతులు వాటి ఆరోగ్య పోషక విలువల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక విజ్ఞాన శాఖ అసోసియేట్ డాక్టర్ రత్నకుమారి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి గ్రామ సర్పంచ్ అజయ్ కుమార్ ఎంపీటీసీ శారద విస్తరణ అధికారి సాయిరాం రావేప్ విద్యార్థులు గ్రామస్తులు ఉన్నారు.

నిరుపేదలకు కెసిఆర్ ట్రస్ట్ అండ



నవతెలంగాణ -మహమ్మదాబాద్

మండల పరిధిలోని వెంకట్ రెడ్డిపల్లిలో కావలి బాలయ్య,మంగంపేట తండలో కాట్రావత్ టాక్రేనాయక్ రెండు గ్రామాలలో ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కెసిఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి తాను అందుబాటులో లేకపోవడంతో తన అనుచరుల చేత కేసీఆర్ ట్రస్ట్ తరుపున మృతుల కుటుంబాలకు 5000 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్ రెడ్డి, లక్ష్మణ్, పాండు నాయక్, గోపాల్, రమేష్, బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు

‘ ట్రాక్టర్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి ’



నవతెలంగాణ-అలంపూర్

ట్రాక్టర్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలనీ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ డిమాండ్ చేశారు. అలంపూర్ మండల పరిధిలోని క్యాతూర్ గ్రామంలో ట్రాక్టర్ డ్రైవర్ల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవర్లు అందరూ బడుగు బలహీనవర్గాలకు చెందినవారని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక ట్రాక్టర్ డ్రైవర్లుగా మారారని, ప్రభుత్వం వారికి కార్పొరేషన్ ద్వారా ట్రాక్టర్లు మంజూరు చేయాలని, వీరికి కూడా భవన నిర్మాణ కార్మికుల మాదిరి ఒక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రమాదాలకు గురి అయిన వారికి ఇన్సూరెన్స్, భీమా సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వం వీరిని కార్మికులుగా గుర్తించాలని అన్నారు. అనంతరం 36 మంది ట్రాక్టర్ డ్రైవర్లతో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా ఎం.రవికుమార్, అధ్యక్షుడుగా జి.నాగరాజు, కోశాధికారిగా డి.నరసింహ, సహాయ కార్యదర్శిగా టి.రాముడు, ఉపాధ్యక్షుడుగా ఇ.నరసింహ, కమిటీ సభ్యులుగా బ్రహ్మం, పెద్దవలి తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ జికె. ఈదన్న, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అలిఅక్బర్ తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ రాజాపూర్

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని జడ్పీటీసీ మోహన్ నాయక్ విజ్ఞప్తి రాజాపూర్ మండలంలోని సింగమ్మ గూడ గ్రామపంచాయ తీలోని అంజమ్మ తండాలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మండల ప్రజలను స్థానిక జడ్పిటిసి సభ్యులు కాట్రావత్ మోహన్ నాయక్ కోరారు.ఈనెల 22వ తేదీ నుంచి వివిధ కార్యక్రమాలు కొనసాగుతాయని ఈ బ్రహ్మోత్సవ వేడుకల్లో భక్తులు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని మోహన్ నాయక్ కోరారు.

స్టేట్ కమిటీ సభ్యునిగా సందీప్ దినకరన్

అలంపూర్ : లింగనవాయి గ్రామంలోని కెనరా బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్గా పనిచేస్తున్న సందీప్ దినకర్ తెలంగాణ రాష్ట్ర కెనరా బ్యాంక్ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. సోమవారం ఆయనను బ్యాంకు సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ప్రవీణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, చక్రపాణి, కృష్ణమ్మ రాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈదన్న,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి అలీ అక్బర్ పాల్గొన్నారు.

నిఖిత మృతి దోషులను అరెస్ట్ చేయాలి

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిఖిత మృతిని నిరసిస్తూ కరపత్రలను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సౌట కాశీం మాట్లాడుతూ నిఖిత మృతి కేసు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు. మొదట పోస్ట్ మార్టం చేసిన డాక్టర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిఖిత మృతి పై ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం చేస్తామని అన్నారు. ఈ నెల 25 న నాగర్ కర్నూల్ పట్టణ బంద్ జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఉప్పునుంతల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఏడెల్లి అంజి, నాయకులు రాంబాబు, శ్రీకాంత్, శరణ్, అనిల్, రాజేష్, రమేష్ పాల్గొన్నారు.

జనచైతన్య యాత్ర జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ మహబూబ్ నగర్

బీజేపీ మతోన్మాద కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమ సామాజిక న్యాయం కోసం చేపట్టిన జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) కార్యదర్శి ఏ రాములు పిలుపునిచ్చారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)సీపీఐ(ఎం) జనచైతన్య యాత్ర గోడపత్రికను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీనియర్ నాయకులు కెళ్ళే గోపాల్ ,నల్లవెల్లి కురుమూర్తి ,బి చంద్రకాంత్, కడియాల మోహన్ ,ప్రవీణ్ ఆవిష్కరించారు. అనంతరం ఏ రాములు మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద ,కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకిస్తూ సంక్షేమం ,సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మార్చి 17 నుండి 27 వరకు జన చైతన్య యాత్రలు ఉంటాయన్నారు. ఇందులో భాగంగా మార్చి 26న 6గంటలకు మహబూబ్‌నగర్ పట్టణంలో గడియారం చౌరస్తాలో సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, లౌకికవాదులు, మేధావులు అభ్యుదయవాదులు పాల్గొని జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని కోరారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం : సీఐటీయూ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించడం కార్మికులందరూ ముందుకు రావాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు మున్సిపల్ కార్యాలయం దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న జరిగే మహా సంఘర్షణ ర్యాలీ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనెల రాములు వరద గలెన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్న కరోనాలో కష్టకాలంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఉపాధి కల్పించలేకపోయింది ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచుతా ఉన్నాడు తక్షణమే నిత్యావసర ధరలను తగ్గించాలని వారు మండిపడ్డారు. ప్రతి కోట్టి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను తొలగించడం దుర్మార్గమన్నారు. నూతన కార్మిక లేబర్ కోర్డను తీసుకువచ్చి కార్మికులను రోడ్లమీదకి నెట్టేసే విధంగా కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని మండిపడ్డారు కార్మికులకు నష్టదాయకం చేసే ఈ చట్టాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేట్ పరం ఆపాలన్నారు. నూతన వ్యవసాయ చట్టాలు తీసుకువచ్చి రైతులను భూమి నుంచి దూరం చేయడమే తప్ప మరొకటి కాదని ప్రజలు రైతులు చైతన్య వంతమై దేశ రాజధాని లో పోరాటం చేస్తే చట్టాలు వెనక్కి తగ్గిన చరిత్ర రైతాంగానికి దక్కిందన్నారు. దేశంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు లేదన్నారు. రైతుల పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధానాల వల్ల కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలకు ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జి రాజ్‌కుమార్ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుతారి తిరుమల్లయ్య, నాయకులు ఎర్ర నరసింహులు, విశ్వనాథం బాలకృష్ణ,అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మజ్దూర్ కిషన్ సంఘర్ష ర్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ అన్నారు. తెలంగాణ వ్యవసాయ కూలీల,కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చలో ఢిల్లీ కార్యక్రమం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో చలో ఢిల్లీ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిరాశిస్తూ రైతులు,వ్యవసాయ,కార్మికులు,కూలీలు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాస్తూ రైతులకు,గిట్టుబాటు ధరలు కల్పించాలని కార్మికులకు కనీస వేతనం 26,000 వేల రూపాయలు చెల్లించాలని, పోడు భూములను గిరిజన గిరిజనేతరులుకు పేదలకు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరాశిస్తూ చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాములు, నాగరాజు, సత్యమ్మ, శివరాములు,మైబు, జీజాజ్ తదితరులు పాల్గొన్నారు.



జీపీ వర్కర్ పై దాడి చేసిన దోషులను శిక్షించాలి: సీఐటీయూ





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మిడ్జిల్ మండలం బోయిన్పల్లి గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ వాటర్ మెన్ వెంకటయ్య పై ఆదివారం రాత్రి అకారణంగా గుర్తుతెలియని వ్యక్తులు వాటర్ ట్యాంక్ కింద మద్యం సేవిస్తున్న వారిని నీళ్ల వదలడానికి వెళ్ళిన వెంకటయ్య ఎవరు ఇక్కడ తాగుతున్నారని అడగగా దాడి చేసి విపరీతంగా కొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డారని దీనిని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని సంఘం సెక్రెటరీ నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. దోషులను పట్టుకొని శిక్షించాలని దోషులపై కేసు నమోదు చేయాలని వారు ఒక ప్రకటనలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి ,వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు.అనేక గ్రామాల్లో మల్టీపర్పస్ వర్కర్స్ పై అనేక రకాల దాడులు దౌర్జన్యాలు, వేధింపులు కొనసాగుతున్నాయని వీటిని అరికట్టాల్సిన గ్రమపంచయతి అధికారులు , సర్పంచులు,పోలీసు వాళ్ళు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని .ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను గుర్తించి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు . ఆదివారం రాత్రి 100కు డయల్ చేసి చెప్పిన స్పందించ లేదని వారు వాపోయారు.

మిడ్జిల్ : గ్రామపంచాయతీ వర్కర్ పై దాడి చేసిన దుడ్డగులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ నాయకులు కురుమూర్తి వెంకటేష్ గౌడ్ తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. మిడ్జిల్ మండలం బోయిన్పల్లి గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ వాటర్ మెన్ వెంకటయ్య పై ఆదివారం రాత్రి అకారణంగా గుర్తుతెలియని వ్యక్తులు వాటర్ ట్యాంక్ కింద మద్యం సేవిస్తున్న వారిని నీళ్ల వదలడానికి వెళ్ళిన వెంకటయ్య ఎవరు ఇక్కడ తాగుతున్నారని అడగగా దాడి చేసి విపరీతంగా కొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డారని తెలిపారు. సోమవారం జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెంకటయ్యను వారు పరామర్శించారు అనంతరం ఆరు నవతెలంగాణ తో మాట్లాడుతూ, దోషులను పట్టుకొని శిక్షించాలని దోషులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు .అనేక గ్రామాల్లో మల్టీ పర్పస్ వర్కర్స్ పై అనేక రకాల దాడులు దౌర్జన్యాలు, వేధింపులు కొనసాగుతున్నాయని వీటిని అరికట్టాల్సిన గ్రమపంచయతి అధికారులు , సర్పంచులు,పోలీసు వాళ్ళు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను గుర్తించి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. . ఆదివారం రాత్రి 100కు డయల్ చేసి చెప్పిన స్పందించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందుకు సర్పంచి పంచాయతీ కార్యదర్శి తో మాట్లాడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.



పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రాజు

వనపర్తి /ఆత్మకూరు : పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారికి జీవో నెంబర్ 58, 59 ప్రకారం పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా మదనాపురం మండలం అగ్రహారం గ్రామంలో గుడిసెలు వేసుకొని బతుకుతున్నా వారిని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములుతో కలిసి ఆయన మాట్లాడారు. గ్రామంలో గత 20 సంవత్సరాలుగా సంచార జాతులుగా ఉన్న బుడుబుక్కల వాళ్లకు ఎలాంటి ఆధారం లేకుండా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరందరికీ ఇళ్ల స్థలాలు చూయించి పట్టా పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న జీవో 58 ,59 అమలు చేయాలని ,పేదలకు పట్టా సర్టిఫికెట్ ఇవ్వాలని, ఇంటి నిర్మాణ కోసం ఐదు లక్షలు మంజూరు చేయాలని తదితర డిమాండ్లతో సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ధర్నాలో ఇళ్ల స్థలాలు లేని పేదలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజావాణికి పన్నెండు దరఖాస్తులు



వనపర్తి రూరల్ : సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమా నికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 12 దరఖాస్తులు వచ్చాయి. ఎస్పీ రక్షిత కే. మూర్తి ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కు న్నారు. ఫిర్యాదుదారుల నుంచి అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏడు భూ సంబంధిత, రెండు భార్యాభర్తలకు సంబంధించి, మూడు పరస్పర దాడులు కు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ఆమె తెలిపారు.

సమస్యల పరిష్కారానికి 'ప్రజావాణి'

- ఇన్‌చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



వనపర్తి : ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ ఐ డీ ఓసీ మీటింగ్ హాల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 50దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులు పరిష్కారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డీ.ఓ.పద్మావతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం. రాజు



పెబ్బేరు: బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాజు సూచిం చారు. సోమవారం మండలకేంద్రంలో సీఐటీయూ మండల కన్వీనర్ శాంతమూర్తి అధ్యక్షతన మండల సదస్సు జరిగింది. బీజేపీ ప్రభుత్వం కార్మిక ,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న చేపట్టనున్న చలో ఢిల్లీ కార్మిక, కర్షక సంఘర్షణ ర్యాలీని జయప్రదం చేసేందుకు నిర్వహించిన ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలన్నారు.కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ ఆపాలని డిమాండ్ చేశారు. పంటలకు మద్దతు ధర పెట్టుబడి ఖర్చు లు పోను 50 శాతం అదనంగా స్వామి నాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ఇస్తామ న్న హామీ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇం డ్లు , ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశా రు. పెరిగిన ధరలను తగ్గించాలని, సంపన్నులపై సంపద పన్ను వేసి పేదలపై పన్నులు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హవాజ్ జిల్లా కన్వీనర్ పెద్ద ఖాజా, అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి రాధా, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు రాములు, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులువెంకటేష్, హమాలీ యూనియన్ నాయకులు ఆంజనేయులు , రాజు ,రవి, భగవంతు, సీఐటీయూ నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నివారణకు కృషి


- ఇన్‌చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



వనపర్తి : క్షయ వ్యాధిని నివారించడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నదని ఇన్‌చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. సోమవారం జిల్లా ఐడీఓసీ మీటింగ్ హాల్లో నేషనల్ టీ. బీ. ఎలిమినేషన్ ప్రోగ్రాం నిక్షయ పోషణ యోజనకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నదని తెలిపారు. నిక్షయ పోషణ అభియాన్ కింద టీబీ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు.లక్షణాలు ఉన్నవారు సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించుకొని మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, డీఎంహెచ్ఓ రవిశంకర్, ఏవో సాయినాథ్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకు 'కంటివెలుగు'

- మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి



పెబ్బేరు : అంధత్వ నివారణకు 'కంటివెలుగు' పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కేంద్రాన్ని పురపాలక కేంద్రంలోని 11వ వార్డ్ ఉర్దూమీడియం స్కూల్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరాన్ని కాలనీవాసులు వినియోగించుకోని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రె స్వామి, కమిషనర్ జాన్ కృపాకర్, కౌన్సిలర్లు పద్మ వేణుయదవ్, మేకల సుమతిఎల్లయ్య యాదవ్, చిన్న ఎల్లారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మంగరాయి శ్యామల మణ్యం, పట్టణ నాయకులు మజ్జిద్, బాలస్వామి, కృష్ణ కుమార్,బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ దిలీప్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

- కార్పొరేట్, మతోన్మాద శక్తులు ఏకం
- దేశ సంపద, కార్మిక హక్కులను కాపాడాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ



నవతెలంగాణ - వనపర్తి

దేశంలో బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా.. మతసామరస్యం ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఎం అఖిల భారత కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాత్ర విశేషాలను ఆయన వెల్లడించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాన్‌వెస్లీ మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను బీజేపీ ప్రభుత్వం అమ్ముడు పెడుతోందన్నారు. వాటిని కాపాడాల్సిన బాధ్యత దేశ రాజకీయ వర్గాలపై ఉందని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 95 శాతం ప్రజలకు మేలు చేయకుండా ఐదు శాతం ఉన్న సంపన్నులకు దేశ సంపదను అప్పణంగా దోచిపెడుతుందని విమర్శించారు. దీంతో ప్రజలకు అవసరమైన సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దెబ్బతింటాయన్నారు. దేశ సంపద పెరగాలంటే సంక్షేమం ప్రజలందరికీ అందాలని, ఆర్థిక వనరులు పెరగాలని సూచించారు. భారతదేశంలో 50 శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక 30 కోట్ల మంది నిరుపేదలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్, డీజిల్, పెట్రోలు, ఆయిల్, పప్పు దినుసులు నిత్యావసర వస్తువులన్నింటిపై జీఎస్టి విధిస్తూ విపరీతంగా ధరలు పెంచిందని ఘాటుగా విమర్శించారు. సామాన్యులకు ఆదాయం పెంచే ఉపాధి అవకాశాలను కల్పించే మార్గాలు చూపలేదని వాపోయారు. దేశం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పెట్టుబడిదారులకు అనుకూలంగా రూపొందించారని అన్నారు. 45 లక్షల కోట్ల బడ్జెట్ లో 90 శాతం మందికి ఉపయోగపడే ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్లు అవసరమైతే రూ.60వేల కోట్లు మాత్రమే కేటాయించి ఒదన్నారు.14 లక్షల కోట్లు కార్పొరేట్ కంపె నీలకు రాయితీలు ఇచ్చిందని అన్నారు. దేశంలో సంవ త్సరానికి12,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసు కుంటే రైతు సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని పేర్కొ న్నారు. చట్టాలను అమలు పరచడంలో ప్రభుత్వం విఫల మైతే పోరాటాలు చేసే కార్మికుల పైన నిర్బంధాలు విధించే ఒదుకు, వారిని అణచివేసేందుకు ఉన్న చట్టాలను మార్పులు చేసి, నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకొచ్చిందని ఆరోపించారు. దీంతో భవిష్యత్‌లో కార్మికులకు ఉపాధి హక్కును ప్రభుత్వం హరిస్తోందన్నారు.సామాజిక అంతరాలను పెంచుతూ ప్రభుత్వం కులాల విభజనతో, ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీస్తుందని విమర్శించారు. దేశంలో బీసీల అభివృద్ధికి జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించకుండా కేవలం రెండు లక్షల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌కు ఒక లక్ష 19 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా ఆ మేరకు నిధులు కేటాయించలేదన్నారు. సచార్ కమిటీ సిఫారసులు, మహిళా రిజర్వేషన్ అమలు కాలేదన్నారు. ఒకే భాష, ఒకే పార్టీ, ఒకటే చట్టం ఉండాలనే నినాదంతో ముందుకు సాగుతున్న బీజేపీ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుందన్నారు. విద్యారంగాన్ని ఇప్పటికే భ్రష్టు పట్టించిందని పేర్కొన్నారు.ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు. ఇప్పటికే రైల్వే, ఎయిర్లైన్స్, ఎల్ఐసీ, స్టీల్ ప్లాంట్ లను ప్రైవేటీకరణ చేసిందన్నారు. ప్రభుత్వ రంగం అనేది లేకపోతే భవిష్యత్‌లో వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఉండబోవని స్పష్టంచేశారు.బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కార్పొరేట్ దోపిడీలకు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో జన చైతన్య యాత్రను చేపడుతున్నట్లు వివరించారు.తెలంగాణలోనూ ఇలాంటి చర్యలకు పాల్పడే ందుకు బీజేపీ ప్రభుత్వం చేయని ప్రయత్నాలు లేవన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు,ఈడీ, సీబీఐ సంస్థలను పురిగొలుపుతూ రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పాలని చూస్తుందన్నారు. దేశంలో బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేసే శక్తులను, పార్టీలను ప్రజా సంఘాలను కలుపుకొని బీజేపీ ఓటమే లక్ష్యంగా సీపీఎం పనిచేస్తుందన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో రైల్వే లైన్ కోసం 40 సంవత్సరాలుగా జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. గద్వాల -మాచర్ల, మదనాపురం రైల్వే బ్రిడ్జి నిర్మాణం, జడ్చర్ల నుంచి నంద్యాల రైల్వే ప్రాజెక్టులను చేపట్టకుండా నిధులు కేటాయించకుండా కేంద్రం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రాష్ట్రంలో డబుల్ బెడ్రూం ఇండ్లు అర్హులకు ఇంకా అందలేదన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మామిడీ, మిర్చి ,ఉల్లి రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద డి8 కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటికీ పరిహారం చెల్లించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.1986లో చేపట్టిన శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో భూనిర్వాసితులకు నేటికీ న్యాయం జరగలేదన్నారు. దేశం, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. టీఎస్ పీఎస్సీ పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28న జిల్లాకు చేరుకోనున్న జన చైతన్య యాత్ర, వనపర్తిలో చేపట్టే బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- పుట్ట ఆంజనేయులు, పరమేశ్వర చారి
- ఖిల్లా ఘనపూర్ , పెద్దమందడిలలో మండల సదస్సులు

నవతెలంగాణ - వనపర్తి

ఖిల్లా ఘణపూర్, పెద్దమందడి మండల కేంద్రాల్లో తెలుగు వారి, సగర సంఘం కమ్యూనిటీ హాళ్లల్లో సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సోమవారం మండల సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులను సీఐటీయూ మండలం కన్వీనర్ దాసు, రమాదే విలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధా నాలకు నిరసనగా ఏప్రిల్5న చలో ఢిల్లీ కార్మిక, కర్షక సంఘర్షణ ర్యాలీని జయప్ర దం చేయాలని కోరారు. కేంద్రప్రభుత్వం ధనవంతులకు కార్పొరేట్ సంస్థలకు కార్పొరేట్ టాక్స్ మాఫీ చేస్తుందని, సంపన్నులకు రాయితీలుస్తుందని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక రూ.11 లక్షల కోట్లు కార్పొరేట్ టాక్స్ మాఫీ చేసిందని, పేదలపై భారం మోపిందని పేర్కొన్నారు. జీఎస్టీ పేరుతో అన్ని సరుకులపై ధరలు పెంచి పేదలకు భారం,పెద్దలకు వరాలు అన్నట్టుగా ప్రభుత్వ పాలన సాగుతుందని విమర్శించారు. కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడులు తెచ్చి కార్మికుల హక్కులను తొలగిస్తుందన్నారు. గతంలో ఉండే 29 కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మోడీ ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధర పెట్టుబడి ఖర్చులు పోను 50 శాతం అందంగా మద్దతు ధరకు చట్టం చేయాలని కోరారు. సంపన్నులపై సంపద పన్ను వేసి పేదలపై పన్నులు తగ్గించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు , ఆశ వర్కర్లు, హమాలీలు, భవననిర్మాణ కార్మికులు, రైతులు, కూలీలు, గ్రామ పంచాయతీ కార్మికులు, సావిత్రి, కవిత, ఇందిర, విష్ణు, తిరుపతి, శ్రీను, గోనెల పెద్ద విష్ణు, సిఐటియు పెద్దమందడి మండలం కన్వీనర్ రాంచంద్రమ్మ, అంగన్వాడీ జిల్లా కార్యదర్శి బీ.నారాయణమ్మ, ఆశా వర్కర్స్ మండలం నాయకులు రాధ , వివిధ సంఘాల నాయకులు రాఘవేంద్రమ్మ, వెంకటేశ్వరమ్మ, పోశమ్మ తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి

- ఎస్పీ రక్షిత కే. మూర్తి



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లాలోని డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ రక్షిత కే.మూర్తి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు, పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో నమోదవుతున్న ఆయా కేసులలో అధికారులు పకడ్బందీగా పారదర్శకంగా విచారణ చేపట్టాలని అన్నారు. అందుకు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్‌ను పెంపొం దించు కోవాలని సూచించారు. తమ పరిధిలో జరిగే నేరా లపై పకడ్బందీగా విచారణ చేసి నిందితులపై కఠినంగా వ్యవహ రించాలన్నారు.కేసుల విచారణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయా లని పేర్కొన్నారు. ప్రతి కేసు విచారణలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేసుకొని విచారణ చేపట్టాలని ఆయా కేసులలో ఫైళ్లను పరిశీలించి ఎస్. హెచ్. ఓ .తగు సూచనలు చేశారు.ప్రస్తుత కాలంలో ప్రజలు రోడ్డు ప్రమాదాలకు ఎక్కువగా గురవుతున్నారని, అందుకు వారికి రోడ్డు నియమాలు రోడ్డు సేఫ్టీపై ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటికే జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్, ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన హెచ్చరిక బోర్డులు, సిగ్నల్, ఇతర మార్పులు చేర్పులు చేపట్టాలని సూచించారు. ఎస్సైలు తప్పనిసరిగా గ్రామాలను సందర్శించాలని, ప్రతి శనివారం సిబ్బందితో మీటింగ్ ఏర్పాటు చేసి విధుల పట్ల ఎలా ముందుకు వెళ్లాలో సూచనలు చేయాలని సూచించారు. వారంవారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్లో ఉన్న కేసులను సత్వర పరిష్కారానికి న్యాయా ధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తు లకు శిక్షలు పడేలా బాధ్యతగా వ్యవహరించాలని కో రారు. బ్లూ కోల్ట్ , పెట్రోలింగ్ సిబ్బంది తమకు కేటా యించిన విధులను ఖచ్చితంగా పాటించేలా అధికా రులు ఎప్పటికప్పుడు తగు సూచనలు చేయా లన్నారు. వర్టికల్‌కు సంబంధించి సిబ్బంది పనితీరును రోజువారీగా సమీక్షించుకోవాలని ఎస్ఐ లకు సూచించారు. నేరాల నియంత్రణలో చేదనలో సీసీ కెమెరాలు ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా కృషి చేయాలన్నారు. 5ఎస్ విధానంలో భాగంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఫైళ్లను క్రమపద్ధతిలో అమర్చు కో వాలనిసూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఆనం దరెడ్డి ,కొత్తకోట సీఐ శ్రీనివాసరెడ్డి, ఆత్మకూరు సీఐ శ్రీరత్నం డీసీఆర్బీ ఎస్ఐ వెంకటేష్, జిల్లాలోని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, డీసీఆర్బీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకం అభినందనీయం

- మెడికల్ ఆఫీసర్ డా. సంధ్య

తెలకపల్లి : ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు సిగ్మా మైక్రో సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ సీఎల్ ఆర్ విద్యా సంస్థ సభ్యులు చీమర్ల దామోదర్‌రెడ్డి అందిస్తున్న సహకారాన్ని సద్విని యోగం చేసుకొని విద్యలో రాణించాలని తెలకపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా. సంధ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10 వతరగతి మెరిట్ విద్యార్థులకు 2 నెలలకు సంబంధించి రూ.32 వేల నగదు పురస్కారాలను సీఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వీ.రాజమహేందర్‌రెడ్డితో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేసినట్లు తెలిపారు. ఈ మెరిట్ పారితోషకాన్ని సీ. దామోదర్ రెడ్డి గత ఏడు సంవత్సరాలుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించడం గొప్ప విషయమని అన్నారు. సీడీఆర్ అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్‌లో ఎదిగి నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలస్వామి ,ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఆనంద్, యాదవరెడ్డి, గోవర్ధన్ రావు, జయమ్మ, పద్మావతి, సుజాత ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలపై కళాజాత



ఆత్మకూర్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం ఆధ్వర్యంలో మండలంలోని తిప్పడంపల్లి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సోమవారం కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వివిధ వర్గాల ప్రజలకు ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కళాకారులు, , గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



పెబ్బేరు : విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పాపయ్య నాయుడు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ గౌడ్, పెబ్బేరు మండల ప్రెసిడెంట్ భీమ్ సాగర్‌లు సూచించారు.ఆదివారం మున్సిపాలిటీలోని మాంటేసోరి ప్లే-వే స్కూల్లో 13వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధనకు కృషి చేయాలన్నారు.విద్యార్థులకు అన్నిరకాల వసతులను కల్పి స్తున్నా మాంటిస్సోరీ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనం తరం గత సంవత్సరం పదో తరగతిలో10/10 వచ్చిన విద్యార్థుల తల్లిద ండ్రులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేందర్ గౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగులకు ఘన సన్మానం



కొత్తకోట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకు వేతనాలు పెంచడం పట్ల జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనికలు సెర్ప్ ఉద్యోగులను శాలువా పూలమాలలతో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకు అండగా నిలిచి భారీగా వేతనాలు పెంచిందని అన్నారు. పెంచిన పే స్కేల్ ఏప్రిల్ నెల నుంచి అమలు కానుందని అన్నారు. మహిళ సంఘాల రుణాల ద్వారా మహిళలు చైతన్యం అవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీపీఎం అరుణ, ఏపీఎం శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, సీసీ సంగీత, బాలనాగమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులపై చిన్నచూపు తగదు

వనపర్తిరూరల్ : తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులపై చిన్న చూపు చూస్తుందని జన సమితి జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాదర్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలైన రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఇన్ని రోజులు తాత్సారం చేసిన ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నోటిఫికేషన్లు ఇచ్చి నిరుద్యోగుల ఓట్లు దండుకుందామని ఆలోచనలో ఉందని అన్నారు. నోటిఫికేషన్లు రాగానే వారు పనిచేస్తున్నటువంటి ప్రైవేట్ ఉద్యోగాలను వదిలేసి పరీక్షలకు సిద్ధమైతే తీరా పరీక్ష రాస్తే పేపర్ లీక్ అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ పాలకులకు తమతమ కుటుంబం మీద ఉన్న ప్రేమ రాష్ట్రం మీద లేదని అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ఈ ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందని ప్రశ్నించారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నాగర్‌కర్నూల్, కల్వకుర్తి

నాగర్‌కర్నూల్‌జిల్లా

మంగళవారం 21 మార్చి 2023

పరిశుభ్రత, ఆహార నాణ్యతను పాటించాలి

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

విద్యార్థుల భోజనాలలో ఆహార నాణ్యతను పాటించాలని అచ్చంపేట తహసీల్దార్ జే. కృష్ణయ్యఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం, ఐనోల్ గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యతను పాటించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా, స్వచ్ఛతను పాటించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణి సరళకు పలు సూచనలు చేశారు.వంటగదిని పరిశీలించి నాణ్యత లోపిస్తున్న సరుకులు, కూరగాయలను కాకుండా పప్పటికప్పుడు తాజా వాటిని వాడాలని కుక్కింగ్ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థినులతో పాఠశాలలోని సమస్యలపై ఆరా తీసారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వాణి సరళ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేలకొరిగిన మొక్కజొన్న పంట



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలో ఆర్ సి తాండ గ్రామంలో బుధవారం కురిసిన వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న పంటను మండల విస్తరణ అధికారి సాయిరాం సోమవారం రైతులతో కలిసి పరిశీలించారు. ఐదు మంది రైతులకు చెందిన పది ఎకరాల వరకు మొక్కజొన్న పంట నేలకొరిగిందని తెలిపారు. నెలకొరిగిన పంటను అంచనా వేసి పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఏమైనా విపత్తు కారణంగా నష్టం వాటిల్లిన పంటలు ఉన్నట్లయితే వెంటనే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులను తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని గంట్రావు పల్లి గ్రామానికి చెందిన ఎం.నిర్మల అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటుంది. విషయం తెలిసిన కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మెరుగైన వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రెండు లక్షల 50వేల రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేయించిఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు ,పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

చిరుధాన్యాల పైన అవగాహన

నవ తెలంగాణ - అచ్చంపేట



నేటి సమాజంలో మానవ ఆహార జీవనశైలి విధానంలో మార్పు వల్ల అనేక అనారోగ్యాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని దీనినీ నివారించటానికి చిరుధాన్యాలపై అంగన్వాడి సెంటర్లలో టీచర్లకు గర్భవతులకు, బాలింతలకు అచ్చంపేట ప్రాజెక్టు సిడిపిఓ దమయంతి ,సూపర్వైజర్లు అవగాహన కల్పించారు. అందులో భాగంగా సోమవారం మండల పరిధిలోని బోల్గట్ పల్లి, బుడ్డ తండా పట్టణంలోని అంగన్వాడి సెంటర్లలో గర్భవతులకు, బాలింతలకు అవ గాహన కల్పించారు.. నేటి బాలలే రేపటి పౌరులు దేశంలో అనేక కుటుంబాలు పిల్లలను సంపదగా చూసుకుంటున్నారని ఆరోగ్యమైన పిల్లలను ఈ దేశానికి అందించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.. ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో తప్పకుండా చిరుధాన్యాలను వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ అనే కార్యక్రమం నేటి నుంచి ఏప్రిల్ 3 తారీకు వరకు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజేంద్ర, రాధిక, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం వర్ధంతికి తరలిన ఐద్వా నాయకులు

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



హైదరాబాదు ఎస్వీకే లో నాగర్ కర్నూల్ జిల్లా నుంచి అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతికి నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నుండి ఐద్వా నాయకుడు తరలి వెళ్లారు. ఈ కార్యక్ర˘మానికి జిల్లా అధ్యక్షురాలు కందికొండ గీత, మహిళలు సీతమ్మ సుమిత్ర జయమ్మ పాల్గొన్నారు

' పశు మిత్రులకు కనీస వేతనమివ్వాలి '

నవతెలంగాణ - కందనూలు



గ్రామీణ ప్రాంతాలలో పశువులకు వైద్యం చేస్తున్న పశు మిత్రులకు కనీస వేతనం ఇవ్వాలని పసమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మండ్ల చైతన్య డిమాండ్ చేశారు సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిఆర్‌డిఓపిడి నరసింగరావుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశు మిత్రులను వర్కర్లుగా గుర్తించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. సంవత్సరానికి మూడు జతల డ్రెస్ కోడ్ బట్టలు ఇవ్వాలని ఈఎస్ఐపిఎస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్ని సంవత్సరాలుగా వెట్టిచాకిరి చేస్తున్నామని కనీసమైన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పశుమిత్ర వర్కర్ల సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు జి అశోక్ జిల్లా కార్యదర్శి మంజుల కోశాధికారి రాధా జిల్లా నాయకురాలు గీత, వసంత, కృష్ణవేణి, చరిత ,జలజ, అనిత యశోద, సునీత ,తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటు మరణాలపై ప్రభుత్వం స్పందించాలి

నవతెలంగాణ- కందనూలు

మధ్యకాలంలో గుండెపోటు మరణాలు చాలా ఎక్కువగా అయినవి కావున ప్రభుత్వ వైద్యాధికారులు గుండెపోటుకు సంబంధించిన విషయాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని అన్నారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు కాళ్ల నిరంజన్ మాట్లాడుతూ గుండెపోటు ఈ మధ్యకాలంలో చాలామంది మరణించడం జరుగుతుందని గుర్తుచేశారు.కనుక వైద్య సిబ్బంది గుండెపోటు పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కుంభం మల్లేష్ గౌడ్, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు నేశ లక్ష్మయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ గౌడ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, బీసీ సేన నియోజకవర్గం అధ్యక్షులు కొత్ర శీను తదితరులు పాల్గొన్నారు .

గ్రామీణ క్రీడాకారులను వెలికి తీయడమే లక్ష్యం

నవ తెలంగాణ- కందనులు

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులను వెలిక్కి తీయడమే లక్ష్యమని నాగర్ కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ సోలపోగుల స్వాములు అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని గోల్కొండ ఆర్టిలరి సెంటర్ స్టేడియం లో జరిగిన ఖేలో ఇండియా ఉమెన్ లీగ్ అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా క్రీడా కారిని వూకే సంధ్య100మీటర్ల పరుగు పందెంలో రజత ఆమె 100 మీటరులను 13.93సెకండ్స్ లో పూర్తి చేశారు మరియుజి పతకం,200మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం ఆమె 200మీటరులను 28.67సెకండ్స్ లో పూర్తి చేశారు సాధించడం పట్ల ఆయన అభినదించారు. క్రీడాకారిణీలు రాష్ట్ర స్థాయి గెలుపు పొందడం పట్ల అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్లు లావణ్య రెడ్డి, లక్ష్మి బిక్షపతి యాదవ్, కోశాధికారి విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శులు పరుశరాం, అంజయ్య, కొత్ర రాములు , సభ్యులు శివ,శ్రీకాంత్ శేఖర్, హైమావతి,విష్ణు అలాగే క్రీడాకారుల తల్లిదండ్రులు, సీనియర్ క్రీడాకారులు,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు, క్రీడాకారిణిలను అభినందించారు.

ప్రత్తి రైతుల నడ్డి విరుస్తున్న జిన్నింగ్ మిల్లర్లు ?

- క్యాష్ అండ్ కటింగ్, ప్రత్తి తరుగుదల,
- రైతుల పాలిట శాపంగా మారిన వైనం
- పట్టించుకొని పాలకులు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేట మండలం పరిధిలోని హాజీపూర్ గ్రామ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లులో ప్రత్తిని అమ్ముకుందామని వచ్చిన రైతులను నిలువునా మిల్లర్స్ నిలువునా ముంచుతున్నారని అమ్రాబాద్ మండలం కల్మలోనిపల్లి, వెంకటేశ్వర్ల బావి, అచ్చంపేట మండలం ఐనోల్, బొమ్మనపల్లి రైతులు ఆరోపిస్తున్నారు.తాము అమ్మకానికి తెచ్చిన ప్రత్తిలో క్వింటాళ్ళకు 1 కిలో తరుగుదల పేరుతో, క్యాష్ అండ్ కటింగ్ అంటూ వందకు ఒక రూపాయి యాబది పైసలు పట్టుకోవడమే కాకుండా తెచ్చిన ప్రత్తిలో 100 కు 70 శాతం ఏ గ్రేడు ప్రత్తి వున్నా 30 శాతం తక్కువ గ్రేడు వున్న ప్రత్తి ధరనే 70శాతం వున్న ఏ గ్రేడ్ ప్రత్తికి కూడా కలిపి తక్కువ గ్రేడ్ ధరనే చెల్లిస్తు, అత్యవసర సమయంలో రైతులకు డబ్బులు కావలసి వచ్చినప్పుడు పత్తి తూకం చేసి నందుకు హమాలీలకు రైతు కు ఇచ్చే డబ్బుల నుండి కటింగ్ చేస్తూ రైతులను నిలువునా ముం చేస్తున్నారు రైతులు తెచ్చిన ప్రత్తిని వాహనాల నుండి బయట పోయించిన

నిబంధనల ప్రకారమే రైతుల నుంచి కొనుగోళ్ళు చేస్తున్నాం
వెంకట్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర జిన్నింగ్ మిల్స్

నిబంధనల ప్రకారమే రైతుల నుండి క్వింటాళ్ళకు 1 కిలో తరుగు తీస్తున్నామని, రైతుకు అప్పటికప్పుడే నగదు ఇచ్చినట్లయితే వందకు ఒక రూపాయి యాబది పైసలు పట్టుకునే ఇస్తున్నాం.



రైతులు

తదుపరి ఇంతే ధర ఇస్తామన్నారు. ఇష్టం వుంటే అమ్ము లేదంటే నీ సరుకును నీవే తీసుకొని పో అంటూ మెలిక పెట్టడంతో చేసేది లేక రైతులు వారు చెప్పిన ధరకే విధిలేక అమ్ముకుంటున్నారు. హాజీపూర్ గ్రామ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లుకు వెళ్లి అక్కడికి ప్రత్తి విక్రయానికి వచ్చిన అమ్రాబాద్ మండలం కల్మలోనిపల్లి గ్రామ రైతులైన కల్ముల వెంకటేష్, మధులను విచారించగా పై విషయాలన్ని వాస్తవమేనని తెలిపారు. ఇదే విషయాన్ని మిల్లర్ యాజమాన్యాన్ని సంప్రదించగా నిబంధనల ప్రకారమే డబ్బులు పట్టుకొని నగదు ఇస్తున్నామని, క్వింటాళ్ళకు 1 కిలో తరుగు తీస్తున్నామని బాహటంగా తెలిపారు. ఇకనైన జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులను నిలువునా మోసం చేస్తున్న మిల్లర్లపై తగు చర్యలు తీసుకొని కోరారు. ఇదే విషయమై నాగర్‌కర్నూల్ జిల్లా డిఎంఓను ఫోన్ ద్వారా సంప్రదించగా రైతు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటానని చెప్పారని తెలిపారు.మార్చి 2న ఇలాంటి ఘటనే గతంలో చెన్నాం గ్రామ పరిధిలో జరిగి నవతెలంగాణ దినపత్రికలో కథనం వచ్చినప్పుడే అధికారులు కఠిన చర్యలు తీసుకుంటే నేడు మిల్లర్లు ఇలా బరితెగించి డబ్బులు బాజాప్త తీసుకుంటామనే స్థాయికి వచ్చే వారు కాదు కదా అని ప్రజలు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రత్తి రైతుల కష్టాన్ని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు కూడా నిలువునా ముంచుతూ రైతుల నడ్డి విరగొట్టుతున్న ఘటనలు అచ్చంపేట మండల పరిధిలోని జిన్నింగ్ మిల్లుల్లో నిత్యకృత్యమయ్యాయి. అప్పులు చేసి ప్రత్తి విత్తనాలు కొనుగోలు చేసి, పంట వచ్చిన తర్వాత ప్రత్తి ఏరినందుకు కూలీలకు డబ్బులు, రవాణాకు డబ్బులు ఇచ్చి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తమ ప్రత్తిని అమ్ముకుందామని జిన్నింగ్ మిల్లులకు వచ్చిన రైతులను మిల్లర్లు కూడా నిలువునా ముంచేస్తున్నా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తకుండా తూతూ మంత్రంగా హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారని ప్రత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

రైతు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాము
బాలమణి, డిఎంఓ, నాగర్‌కర్నూల్ జిల్లా

రైతులు తెచ్చిన ప్రత్తిలో క్వింటాళ్ళకు ఒక కిలో తరుగుదల మరియు క్యాష్ అండ్ కటింగ్ వందకు ఒక రూపాయి యాబది పైసలు అంటూ నిబంధనలు లేవు. రైతులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం

కేంద్ర ప్రభుత్వం విధానాలపై పోరాటం: సీఐటీయూ

నవ తెలంగాణ -కందనూలు



కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల ఐదున చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ శ్రీనివాస్ ఆంజ నేయులు ఎం శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నదని అన్నారు లేబర్ కోడ్లను రైతు చట్టాల అమలు ఉపాధి హామీ పనులను నీరుగాచడం వంటి అంశాలపై కార్మిక కర్షక సంఘర్ష ర్యాలీ పేరుతో ఢిల్లీ నడిబొడ్డున 5 లక్షల మందితో ఐదవ తేదీన భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ విధానాలపై ప్రజాస్వామ్య వాదులు సామాజిక శక్తులు ఐక్యంగా పోరాటాలకు కలిసి రావాలని కోరారు ప్రజా సమస్యలను పాసిస్టు విధానాలను ఎండగట్టెందుకే ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు జిల్లా కోశాధికారి అశోక్ ఉపాధ్యక్షులు రామయ్య రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటేష్ ,బాలరాజు, మాలిక్ తదితరులు పాల్గొన్నారు

పేదలకు వైద్య సేవలు అందించేందుకే నాగం దినకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్

నవతెలంగాణ - కందనూలు



అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోని పేదలకు మెరుగైన వైద్యం అందించడంతోపాటు ఇతర ప్రాంతాలలో వైద్య పరీక్షలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పిలిస్తే పలికే నేతగా ఆపదలో ఉంటే అండగా నిలిచే నాయకుడిగా తన తండ్రి నాగం జనార్ధన్ రెడ్డి పనిచేశారని తన సోదరుడి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన నాగం దినకర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి అండగా నిలుస్తామని ట్రస్టు నిర్వాహకులు నాగం శశిధర్ రెడ్డి తెలిపారు సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజా నర్సింగ్ హెూమ్ లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారం భించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సామాన్యులకు ఈ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంతో పాటు సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎందరికో అండగా నిలిచి రాజకీయాలలో నూతన వరువడిని సృష్టించారని ఆయన ఆలోచనలో భాగంగానే నాగం చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేయడంతో పాటు ఉచితంగా విద్యా వైద్యరంగంలో సేవలు అందించాలని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో వందలాది మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులను పంపిణీ చేశారు . ఈ వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధులకు మరియు అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు వెరికోస్ వెయిన్స్ ఫిస్టులా ఫిషర్స్ పరీక్షలను నిర్వహించారు ఈ శిబిరంలో నియోజకవర్గ ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలు కూడా హాజరై సద్వినియోగం చేసుకున్నారు ఈ వైద్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ మీరానాగం జనరల్ ఫిజీషియన్ హేమ శిరీష ల్యాపరో స్కోపిక్ సర్జన్ శ్రీధర్ రెడ్డి డాక్టర్ వినయ్ డాక్టర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిద్దాం : సీఐటీయూ

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



మోడీ, అమిషా నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ 23 కోట్ల మందిని పేదలుగా చేశారని సిఐటియు జిల్లా నాయకులు మల్లేష్ ఆవేదన వ్యక్తపరిచారు. సోమవారం నాడు అచ్చంపేట మండలంలోని చౌటపల్లి గుంపన్ పల్లి, చౌటపల్లి,తాండ, పూల్జాల , జీపు ప్రచారం చేస్తూ ప్రజలను ఉద్దేశించి సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, సిఐటియు జిల్లా నాయకులు మల్లేష్ ఇరువురు మాట్లాడుతు 2014లో 410 రూపా యలు ఉన్న గ్యాస్ బండ నేడు 1150 రూపా యలకు ఇగబాకిందని కేంద్ర ప్రభుత్వం నియంత్రణ చేయడం లేదన్నారు.మోడీ జిల్లేడుతో నీళ్ల తెచ్చి మీ అందరి దాహం తీరుస్తానని ప్రజలు నమ్మిస్తున్నారని ప్రపంచ మానవ అభివృద్ధి ఆకలి సూచికలు మన దేశం 141వ స్థానానికి దిగజారిందని వారు అన్నారు విద్యలో 30వ స్థానంలో మన దేశం ఉందని లక్షల కోట్ల నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి 50 లక్షలు ఇస్తానని చెప్పిన ఎన్నికల ముందు మాట ఏమైందని మోడీని ప్రశ్నించారు. ఒకే భాష పేరుతో హిందీ సాంస్కృతానీ రుద్దుతున్నారని విద్యలో జ్యోతిష్యాన్ని సంస్కృతాన్ని పాఠ్యాంశాలుగా మారుతున్నారని ఒకే మతం అంటూ హిందూ అయితర మతాలపై దాడులు సాగిస్తున్నారని దళిత గిరిజన మహిళ మైనార్టీ బీసీలపై నిరంతరం దాడులు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని రాజ్యాంగ యంత్రాన్ని దుర్వినియోగం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారని వారు గుర్తు చేశారు.సామాజిక న్యాయం కోసం సమరం చేయాలని తరతరాలుగా పోరాడి సాధించుకున్న రిజర్వేషన్లు నీరు గార్చేందుకు కేంద్రం పూనుకుంటూందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ బీసీలు కోల్పోతారని వారు గుర్తు చేశారు. బీసీ జనగామ చేయ మంటే కుంటి సాకులతో తప్పించు కుంటుందన్నారుఈనెల 28న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చేరు కుంటుందన్నారు. భారీ బహిరంగ జరుగుతుందని సభను రైతులు, కార్మికులు, కర్ష కులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, విద్యార్థులు, యువకులు, అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, జంగయ్య, దేవేందర్, పాండు, లాలు, భాస్కర్ అలివేల, ముత్యాలు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఆస్తులు సంపాదనలో గువ్వలదే మొదటి స్థానం : కాంగ్రెస్



నవ తెలంగాణ -అచ్చంపేట

అక్రమంగా ఆస్తులు సంపాదించే దాంట్లో స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజులకు మొదటి స్థానం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ ఆరోపించారు. సోమవారం పట్టణంలోని ఆయన నివాసగృహంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు ఎన్ని ఆస్తులు చూపించారు..! అదేవిధంగా 2018లో ఎమ్మెల్యేగా రెండోసారి పోటీ చేస్తున్నప్పుడు ఎన్ని ఆస్తులు అఫిడవిట్లో చూపించారు.. ప్రజలకు, అధికారులందరికీ తెలుసని అన్నారు. వలస కూలి బిడ్డలని చెప్పుకుంటూ వందల కోట్లు... ఎలా సంపాదించారని ప్రశ్నించారు. గువ్వల బాలరాజు ఎమ్మెల్యే గా అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ పదవులను అమ్ముకొని సొమ్ము పోగు చేసుకుంటు సొమ్ము చేసుకుంటున్నాడని ఆరోపించారు. కరోనా సమయంలో పట్టణంలో షాపుల యజమానుల వద్ద లక్షల రూపాయలు వసూలు చేసింది వాస్తవం కాదా ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే ఉన్న సందర్భంలో రాజకీయ పదవులను అమ్ముకున్నట్టు చూపిస్తే రాజకీయానికి దూరంగా ఉంటానని వంశీకృష్ణ సవాలు విసిరారు. దాడులకు పాల్పడే వ్యక్తి అచ్చంపేట ఎమ్మెల్యే అని అందరికీ ఈ విషయం తెలుసునని అన్నారు. కులవివక్షపై గువ్వల బాలరాజు మాట్లాడడం మతిస్థిమితం లేని వ్యక్తి మాట్లాడినట్టు ఉందన్నారు. నేను ఒక బీద కుటుంబంలో పుట్టి కష్టపడి ఓపెన్ క్యాటగిరిలో డాక్టర్ సీటు సంపాదించిన నేను ఎప్పుడు కుల ప్రస్తావన తేలేదని వంశీకృష్ణ తెలిపారు. అంగట్లో డాక్టరేట్ కొనుక్కొని డాక్టర్ అనే బిరుదు పెట్టుకున్నావు నీకు నాకు పొంతన కాదన్నారు. చెన్న కేశవ ఉత్సవాలలో కుల చిచ్చు పెట్టింది మీరేనని నాకు కుల చిచ్చు పెట్టడం రాదన్నారు.. అది నా నైజం కాదు అన్నారు. నిఖిత మృతి విషయంలో ఎమ్మెల్యే ప్రమేయం లేనిది అదే రాత్రి పోస్ట్ మార్టం చెయ్యడం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మార్పీఎస్ నాయకులకు బలవంతంగా భయపెట్టి కండువాలు కప్పిన నీచ రాజకీయం గువ్వలదని అన్నారు. ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసయ్య యాదవ్, నాయకులు మేరే శ్రీనివాసులు, గోపాల్ రెడ్డి, అమ్రాబాద్ ఎంపిపి శ్రీనివాసులు, కాశన్న యాదవ్, గౌరీ శంకర్, రామనాథం, కటకం రఘురాం, అజయ్ యాదవ్, ఖాదర్,అంజి,పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవ తెలంగాణ- ఊట్కూర్

మండలంలోని సమస్తాపూర్ గ్రామంలో పోలీసు కళాబృందం వారిలి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ నిబంధనలు, సీసీ కెమెరాల పై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కొరకు జిల్లా ఎస్పీ గారు షి టీమ్ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మహిళలకు ఎలాంటి సమస్యలున్న, ఎవరైనా వేధింపులకు గురిచేసిన షీ టీం పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రస్తుత కాలంలో టెక్నాలజీ తో పాటు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. ఒకవేళ సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, కళాబృందం సభ్యులు గ్రామ సర్పంచ్ ఎల్లప్ప, గ్రామ పెద్దలు, పిల్లలు, కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ పోలీస్ స్టేషన్ లో హెూంగార్డ్ గా విధులు నిర్వహిస్తు చేర్యుపల్లి పర్వతస్వామి భార్యకు హెూంగార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందించారు.ఇటీవల మృతిచెందాడు. హెూంగార్డ్స్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ.15,000/- పదిహేను వేల రూపాయల చెక్కును సోమ వారం అదనపు ఎస్పీ- కార్యాలయములో మృతుని భార్య చేర్యుపల్లి మల్లేశ్వరి కు అదనపు ఎస్పి సిహెచ్ రమేశ్వరావు అందజేశారు.ఈ కార్యక్రమం లో హెూంగార్డ్ ఇంచార్జి ఆర్ఐ.నిరంజన్ రావు, అడ్మిన్ ఆర్ఐ. నారాయణ రాజు, హెడ్ కానిస్టేబుల్ డివి.నారాయణ మరియు హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

టీఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను విధుల నుంచి తొలగించాలి



నవతెలంగాణ కందనూలు

టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను విధుల నుంచి తొలగించాలని యూత్ కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొడిదల రాము ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు హరీష్ గౌడ్. నాగర్ కర్నూల్ కౌన్సిలర్ సునీంద్ర సుల్తాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్‌కార్యాలయం ఏదుట కాంగ్రెస్ నాయకులు ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీఎస్‌పీఎస్‌సి ప్రశ్న పత్రం లీకేజీ చేసి వల్ల 30 లక్షలు మంది నిరుద్యోగుల జీవితాలను రోడ్ మీదకు తెచిందన్నారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను విధుల నుంచి తొలగించాలన్నారు. టీఎస్పీఎస్సీ నిర్వాకం వల్ల విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. లీకేజీకి బాధ్యులైన వారిపై వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అసమర్థత వల్లే ఇలాంటి పరిణామాలు జరుగుతున్నాయని యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ శ్రేణులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ అసెంబ్లీ తాలూకా ప్రధాన కార్యదర్శి తీగల దినేష్, తాలూకా ప్రధాన కార్యదర్శి మస్తాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు జయకృష్ణ, కటిక శివప్రసాద్, తీగల మణిదీప్, ఐఎన్‌టి యూ అధ్యక్షులు వేణు, గౌరారం నాగరాజు గౌడ్ పెద్దపల్లి మహేష్, కొల్లాపూర్ బాలకృష్ణ, ఖానాపురం శ్రీశైలం, బిజినాపల్లి టౌన్ అధ్యక్షులు శ్రీకాంత్, భరత్ గౌడ్, శీను నాయక్, బోట్క శివ, పరశురాం, ప్రవీణ్, వడ్ల మోహనా చారి, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత తాహసీల్దార్లదే

- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ప్రభుత్వ భూములను కాపాడవలసిన బాధ్యత సంబంధిత తహసీల్దార్లపై ఉంటుందని ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చేవరకు ఇతరులు ఆక్రమించకుండా చూసే బాధ్యత తహసీల్దారులదేనని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తాసిల్దార్ శ్రీనివాసులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని పెద్ద కార్ పాముల ,యాపట్ల ,చిన్నకారుపాముల గ్రామాలలో గతంలో పేదలకు ఇంట్ల స్థలాలకైఇచ్చిన భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు గతంలోఇండ్ల స్థలాలకు కేటాయించారని తెలిపారు. ఇక్కడ ప్రభుత్వ స్థలాలు కూడా ఉన్నాయని అట్టి స్థలంపై ఎవరు ఇండ్లను నిర్మించుకోలేదని ,స్థలాలను ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చేవరకు ఎవరు ఆక్రమణ చేయకుండా చూసే బాధ్యత, స్థలాలను కాపాడే బాధ్యత తహసీల్దార్లపై ఉంటుందని ఆయన అన్నారు.ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాసులు, గిదావరి వెంకటేష్ ,సర్వేర్ బాబు ఉన్నారు.

ఏసు క్రీస్తు మహోత్సవాలు

నవతెలంగాణ - కోడేరు

మండల కేంద్రంలోని బేతేలు గా స్పెల్ చర్చ్ పాస్టర్ నవనీతం ఆధ్వర్యంలో ఈనెల బుధ, గురు వారాలలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తును గురించి భక్తులకు వివరించడానికి ఈ కార్యక్రమాన్ని జరుపుతున్నారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా బ్రైటాన్స్ కిట్టు ఖమ్మం గారు రానున్నట్లు తెలిపారు. కాబట్టి మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు కోడేరు స్థానిక చర్చి దగ్గరికి రావాలని ఆయన కోరారు. దూర ప్రాంతంలో నుండి వస్తున్నవారికి భోజన వసతి ఉంటుందని తెలిపారు కలిగుంటుందని అన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4 మంగళవారం 21 మార్చి 2023

ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఉండవెల్లి : బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరు కావాలని ఎమ్మెల్సీగా కొత్తగా ఎంపికైన చల్ల వెంకట్రామిరెడ్డిని స్థానిక ఎమ్మెల్యే అబ్రహం ఆహ్వానించారు. సోమవారం తన సొంత నివాసంలో శాసన మండలి సభ్యులను పూల మాలతో ఆహ్వానించారు. అలంపూర్ నియోజకవర్గంలో వడ్డేపల్లి మండలం తనగల గ్రామం నుంచి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

నవతెలంగాణ - మల్దకల్

మల్లకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా సోమవారం మొదటి సంవత్సరం మాథ్స్, బోటనీ, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ పరీక్షలకు మొత్తం 85 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 78 మంది హాజరు కాగా ఏడు మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపర్డెంట్ నరసింహులు, డిపార్ట్మెంటల్ అధికారి రాజేశ్వర్ తెలిపారు. ఈరోజు పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం హృదయరాజు.డీఈసీ సభ్యులు రమేష్ , లింగం, దేవేందర్ రెడ్డి సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు .



రూ.26వేల వేతనం ఇవ్వాలని వినతి



నారాయణపేట టౌన్ : గ్రామీణ ప్రాంతాలలో పశువులకు ప్రాథమిక వైద్యం అందిస్తున్న పశుమిత్రులకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారంజిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కన్వీనర్ బలరాం మాట్లాడు తూ ఎలాంటి వెతనం లేకుండా పశుమిత్రులను ప్రభుత్వం పని చేయించుకుంటుందని అన్నారు.కనీస వేతనం 26 వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పశుమిత్రుల సంఘం జిల్లా నాయకులు చిట్టెమ్మ భువనేశ్వరి ,ఉష,అనురాధ ,మమత, విజయలక్ష్మి, సత్తెమ్మ ,సంతోష, కురుమమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్వాడీసెంటర్లు చేర్పించాలి

ఊట్కూర్ : గ్రామంలో ఉన్న చిన్నారులకు అంగన్వాడీ సెంటర్‌కు పంపించాలని సూపర్వైజర్ అంజలి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌లో ప్రీ స్కూల్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్ కు చెందిన పిల్లలు వేసిన వేషధారణ స్థానిక ప్రజాప్రతినిధులకు గ్రామ పెద్దలు, పిల్లల తల్లిదండ్రులను ఆకట్టుకుంది. అలాగే మండలంలోని అవుస లోని పల్లి పెద్దజెట్రం గ్రామాల్లోని అంగన్వాడి సెంటర్ ల లో ప్రీ స్కూల్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ గీత ఆయా గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చిన్నారులను అంగన్వాడీ సెంటర్లకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాణిక్యమ్మ అంగన్వాడీ టీచర్స్ రాజేశ్వరి , రేణుక ,రామేశ్వరి, ఆయాలు ,గ్రామ పెద్దలు, గ్రామ యువకులు పిల్లల తల్లిదండ్రులు , ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు , అంగన్వాడీ టీచర్స్ , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రీస్కూల్ మేళా ..

మక్తల్ : మండలంలోని దాసరి దొడ్డి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో ఐసిడిఎస్ ఆదేశాల మేరకు ప్రీస్కూల్ యాక్టివేట్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మక్తల్ సెక్టార్ సూపర్వైజర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు అంగన్వాడీ కేంద్రాలలో ఈ నెల మొత్తం మేళాలు నిర్వహించాలని, చిన్నారు లకు ప్రీస్కూల్ యాక్టివిటీ మేళా తెలియజేస్తూ సులభంగా చదువు నేర్చుకునే పద్ధతుల్లో బొమ్మలతో పాటలతో చిన్నారులకు బోధన అందించాలని సూచి ంచారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ , వార్డ్ మెంబర్స్, తల్లులు, ప్రధానో పాధ్యాయులు , అంగన్వాడీ టీచర్లు ,హెల్పర్స్, అంగన్వాడీ టీచర్స్ బసవలి ంగమ్మ, సువర్ణ ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి సర్పంచు జీ.మారెప్ప హెల్పర్లు కవిత , లక్ష్మి, నర్మద ఉపాధ్యాయులు రామ్ కిరణ్, వరుణ్, విదుర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు చెక్కుల పంపిణీ

ఊట్కూర్ : కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మండల కార్యదర్శి శివరామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని తాహసీల్దార్ కార్యాలయం వద్ద ఉదయం11 గంటలకు మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిక

గట్టు : మండలంంలోని లింగాపురం గ్రామానికి చెందిన బీజేపీ సర్పంచ్ సూర్య గౌడ్, బీజేపీ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో గట్టు మండల ఆత్మీయ సమావేశంలో సూర్య గౌడ్ కి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ ,వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్ ,ఎంపీపీ విజయ్ ,జెడ్పీటీసీ బాసు శ్యామల, మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెయిన్‌బో పాఠశాల అనుమతులు రద్దు చేయాలి

నారాయణపేట టౌన్ : రెయిన్ బో పాఠశాల యజమానంపై చర్యలు తీసుకోవాలని బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని వివిధ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దామరగిద్ద మండల కేంద్రంలోని రెయిన్ బో పాఠశాల యాజమాన్యం తేదీ 19 మార్చి 23 రోజున డీఈవో, ఎంఈఓ విద్యాశాఖ అధికారుల అనుమతులు లేకుండా విద్యార్థులను విహారయాత్రకు యాజమాన్యం తీసుకెళ్లారు. తిరిగి రాత్రి 10 గంటల సమయంలో దామరగిద్ద మండల కేంద్రంలో విద్యార్థులను వదిలి పెట్టారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి మీ యొక్క పిల్లలను తీసుకెళ్లండి అని తెలపడంతో తల్లిదండ్రులు అవాక్కయ్యారు. ఇంట్లో ఎవరూ లేరని ఉడుమలగిద్ద గ్రామానికి చెందిన 5వ తరగతి చదువుతున్న ఐశ్వర్య తల్లి చెప్పినను వినకపోవడంతో ఐశ్వర్య మేనమామ అగు సొంతనోళ్ల హనుమంతు ను ఐశ్వర్యాలను పిలవడానికి దామరగిద్ద బయలుదేరి వెళ్లారు. అమ్మాయిని తీసుకొని వస్తున్న క్రమంలో దామరగిద్దకు చెందిన ఆటో అదే సమయంలో ఉడుమల గిద్ద నుంచి దామరగిద్దకు వస్తున్న ఆటో బైక్ పై ఐశ్వర్య మామ సంతనోళ్ల హనుమంతు వస్తున్న సమయంలో మార్గమధ్యంలో ఆటో, బైక్ ఢీకొనగా ఇద్దరికీ గాయాలయ్యాయి. విద్యార్థి ఐశ్వర్య కుడికాలు తొడలు విరగడంతో ఆసుపత్రిలో చేర్చారు. మామ హనుమంతు కాలు చేతులు విరిగిపోయాయి. తలకు బలమైన గాయాలయ్యాయని బాధితులు తెలిపారు. రెయిన్ బో పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఇద్దరి పరిస్థితి ఘోరంగా ఉందని అన్నారు. ఈ ఘటనకు కారణమైన రెయిన్ బో పాఠశాల యజమానంపై చర్యలు తీసుకోవాలని బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్లతో జిల్లా కేంద్రంలోని ఇన్‌చార్జి డీఈఓ రాజేందర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉడుమలగిద్ద గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచు లడ్డి నరసింహ, విద్యార్థి యువజన సంఘాల నాయకులు ప్రకాష్ ,వీరప్ప, నరసింహ, రాజు, అశోక్, రఘు ,మల్లేష్, ,కాశప్ప, వెంకటప్ప, రాములు పాల్గొన్నారు.

మాదాసికుర్వలకు ఎస్సీ సర్టిఫికెట్లు అందించాలి

మక్తల్ : మాదాసికుర్వలకు ఎస్సీ సర్టిఫికెట్లు అందించాలని రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ కోరారు. ప్రభుత్వం జారీ చేసిన మెమో 1268 ప్రకారం మాదాసికుర్వ ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కోరుతూ సోమవారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ మాదాసికురువ, మాదారి కురువ ఎస్సీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన దీక్ష చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక నల్లజానమ్మ ఆలయం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు పెద్దఎత్తున డప్పువాయిద్యాలతో ర్యాలీగా తరలివచ్చారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కుమార్ కురువ, ప్రధాన కార్యదర్శి జయరాములు, ఉపాధ్యక్షులు బాలరాజు, బైరి వెంకటేశ్, జిల్లా అధ్యక్షులు నాగరాజు, తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి, బీజేపీ రాష్ట్ర నాయకులు బి.కొండయ్య నిరసన దీక్షకు హాజరై మద్దతు పలికారు. కార్యక్రమంలో యాంకి వెంకటయ్య, కుర్వలింగం, యల్లాలింగ, రాజప్ప, నర్సిములు, బీరప్ప, భూతూ్పర్ హన్మంతు, కుర్వసత్యం, నర్సిములు, అశోక్, రాజు, అంబ్రేష్, మల్లేశ్, లక్ష్మయ్య, అంజయ్య, మహేశ్, రమేశ్, ఆంజనేయులు, సత్యం, సాబెన్న, సంగీత, లక్ష్మీ, రాధ, సావిత్రి, కులపెద్దలు, మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మండల సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-అలంపూర్

మండలంలోని సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశంను కేవీపీఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.వెంకటస్వామి హాజర య్యారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాటా ్డుతూ అలంపూర్ మండలంలో వ్యవసాయం కొరకు 4 లిఫ్టులు వున్నాయని వీటి ద్వారా రైతుల పంటలకు సకాలంలో సాగు నీరు అందించి రైతులను ఆదుకోవాలని, పేరుకు మాత్రమే నాలుగు లిఫ్టులు వున్నాయని ఒక్కటి మాత్రమే పనిచేస్తోందని అన్నారు. మరమ్మతులు చేసి రైతులకు సాగునీరందివ్వాలని, మండల కేంద్రంలో 2009 వరద బాధితులకు పట్టాలిచ్చి14 సంవత్సరాలు కావస్తున్న



స్థలాలు చూపించలేదని విమర్శించారు. లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు చూపించాలని, ప్రభుత్వం ఇండ్ల స్థలాలు వున్న వారికి 3 లక్షలు నుండి 5 లక్షలు రూపాయలతో ఇంటి నిర్మాణాలు చేపట్టాలని, చిన్నోనిపల్లి రిజర్వాయర్ పేరుతో రైతుల భూములను లాక్కుంటుందని 2013 చట్ట ప్రకారం అక్కడి భూ నర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న నిర్వాసిత రైతులను అక్రమంగా అరెస్టు చేయుటను ఖండిస్తున్నామన్నారు. సీపీఎం పార్టీగా గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బి.నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు ఆర్. దేవదాసు,జి కె. ఈదన్న,మండల కమిటీ సభ్యులు కె.నాగరాజు, బంగారు రఫీ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు పీఆర్సీ బకాయిలు చెల్లించాలి : సీఐటీయూ



నవతెలంగాణ - మక్తల్

మున్సిపల్ కార్మికులకు పీఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ జీ. వెంకట్రాంరెడ్డి అన్నారు. సోమవారం సీఐటీయూ అనుబంధ సంఘం తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కమిషనర్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల ఉద్దేశించి జీ. వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల ఐదు నెలల పీఆర్సీ బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని పనిముట్లు, డ్రెస్సులు, వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని, పెరిగిన పట్టణ జనాభా కనుగుణంగా ఆదనంగా కార్మికుల ను రిక్రూట్మెంట్ చేయాలని అన్నారు. పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ గోవిందరాజు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కర్రెంకృష్ణ, మూర్తి, రాఘవేంద్ర, అనిత, అన్వర్ బాబా, బాలస్వామి ,మన వెంకటస్వామి, షర్ఫుద్దీన్, కురుమూర్తి ,సయ్యద్ , జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంను పరిశీలించిన వైద్య బృందం



ఉండవల్లి : మనవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని పరీక్షలు కొనసాగుతున్నట్లు నేషనల్ క్వాలిటీ ఆ సురేష్ స్టాండర్డ్ టీం పరిశీలన చేపట్టింది. సోమవారం జాతీయ వైద్య బృందం ఆరోగ్య కేంద్రం సందర్శించి అక్కడ జరుగుతున్న ప్రసవాలు ,ల్యాబ్ పరీక్షలు ,స్టోరేజీలు ,వాక్సినేషన్ రూం, నేషనల్ ప్రోగ్రామ్ సంబంధించిన వివరాలను వైద్య బృందం,ఆశా వర్కర్లతో అడిగి తెలుసుకున్నారు. అన్ని సక్రమంగా కొనసాగిస్తున్నట్లు ఏ ఇబ్బంది లేదని వైద్య బృందానికి సిబ్బంది తెలిపారు. ఆరోగ్య కేంద్రం నిత్యం పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాతీయ డాక్టర్ వైద్యులు. నవీన్ రజాన్ లక్నో సౌమ్య కేరళ రాజ్ కుమార్ రాజేశ్వరి పరిశీల చేపట్టింది. ఈ సందర్భంగా స్థానిక వైద్యులు డాక్టర్ రిజ్వాన తన్వీర్ విషాద హెల్త్ సూపర్వైజర్ సత్యనారాయణ సంధ్యారాణి చంద్రన్న తిరుమల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిపక్షాల కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కార్యకర్తలదే

గట్టు : మండలంలోని మిట్టదొడ్డి గ్రామంలో బీఆర్ఎస ఆత్మీయ సమ్మేళనం సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. మిట్టదొడ్డి గ్రామంలో ముందుగా వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాలయంలో శివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు పడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అనేకమైన సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని గర్వంగా పేర్కొన్నారు. పనులకు ద్వారా గట్టు మండలంలో సుమారు 380 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేశామని పేర్కొన్నారు. పుట్టిన బిడ్డ నుంచి చావుకు కాలు చాపే వృద్ధుల వరకు అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్దిదారుడు లబ్ధి పొందే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ప్రపంచ దేశాలు తెలంగాణ రాష్ట్ర అమలు అవుతున్న సంక్షేమ పథకాలను చూసి రాష్ట్రంలో కూడా ఇలాంటి సంక్షేమ పథకాలు అమలు కావాలని సీఎం కేసీఆర్ నాయకత్వంలో సీఎం కేసీఆర్ పరిపాలన మా ప్రాంతాల్లో కూడా కావాలని బీఆర్ఎస్ పార్టీ వైపు మగ్గుచూపుతున్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథా లయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, ఎంపీపి విజయ్, జెడ్పిటీసీ బాసు శ్యామల, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, సర్పంచ్ షేక్రిడ్, జడ్పీ కో ఆప్షన్ నెంబర్, మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్, మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆనంద్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామాంజనేయులు, గద్వాల తిమ్మప్ప, రాము, శివరాం రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కురుమన్న ఆలీ, రామకృష్ణ నాయుడు,సురేష్, శ్రీనివాస్ రెడ్డి, ముని చంద్ర గౌడ్, నాగరాజు, గోవిందు, బాబు, వినోద్ శెట్టి, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

మల్దకల్: భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర మహాసభలకు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ కార్మిక సంఘం గద్వాల జిల్లా అధ్యక్షులు గంజిపేట రాజు పిలుపునిచ్చారు. గద్వాల పట్టణ కేంద్రంలోని ఇఫ్ట జండా కట్టదగ్గర ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంజిపేట రాజు మాట్లాడుతూ.. మోడీ 8 ఏళ్ల పాలనలో కార్మిక రంగాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టి,44 లేబర్ కోడ్ లను నాలుగు కోడ్ లుగా కుదించి కార్మిక రంగాన్ని పూర్తిగా దివాలా తీయించాడని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కార్పొరేట్ శక్తులకు దేశసంపదలను, వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను ధారాదత్తం చేస్తున్నాడని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను సబ్సిడీలను ఒక్కొక్కటిగా ఎత్తి వేస్తూ గ్యాస్,పెట్రోల్,డీజిల్, నిత్యవసర సరుకుల ధరలను పెంచుతూ సాధారణ, మధ్యతరగతి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాడని దుయ్యబట్టారు. నోట్ల రద్దు, జీఎస్టీ పెంచి ప్రజలపై తీవ్ర భారాలు మోపుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ,ప్రజల జీవన పరిస్థితులు,కొనుగోలు శక్తి,కనీస వేతనాలు దిగజారిపోతున్నాయని అన్నారు. కార్మికుల శ్రమకు తగిన వేతనం ఇవ్వకుండా, సదుపాయాలు కల్పించకుండా,కార్మిక హక్కులు కోల్పోయే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఎద్దేవాచేశారు. దేశభక్తి ముసుగులో దేశ ప్రజల మధ్య కులం,మతం, వర్గం అనే వైశ్యమ్యాలను పెంచుతూ ముస్లిం,మైనార్టీ,దళితులు,ఆదివాసులపై రోజురోజుకీ దాడులకు బిజెపి ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలే కారణమని దుయ్యబట్టారు. ? రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మళ్ళీ రాజ్యాధికారి కోసం పోటీపడుతూ ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని,ఆటో కార్మికులకు సామాజిక భద్రతతో పాటు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి ఆదుకోవాలని తదితర అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు కార్మిక వర్గం పట్ల అనుసరిస్తున్న విధానాలపై చర్చించి భవిష్యత్ పోరాటాలను నిర్మించడానికి ఐఎఫ్ టీయూ రాష్ట్ర మహాసభలను ఈ నెల 25,26,27 తేదీలలో మంచిర్యాల పట్టణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 25 న పెద్ద ఎత్తున బహిరంగ సభ 26, 27న ప్రతినిధుల సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సభలో కార్మిక వర్గ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించుకుంటామని తెలిపారు.ఈ మహాసభలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు హైమద్ ఖాన్,జిల్లా కోశాధికారి గణేష్,జిల్లా నాయకులు వెంకటేష్,నర్సింహ,కోళ్ళ రాజు,మన్యం,కుర్మన్న, సాయి, గోపి,కోళ్ళ వెంకటేష్, గ్యాంగ్, హనుమంతు,రవి,రాజు కుమార్,జములమ్మ, పద్మమ్మ,సరోజమ్మ,లక్ష్మన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -అయిజ

'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ దేవన్న, వైస్ చైర్మన్ మాల నరిసింహులు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో 11 వార్డులో ఐజ పుర ఆధ్వర్యంలో కౌన్సిలర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమైంది. చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు, కౌన్సిలర్ల చేతుల మీద ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పకడ్బందీగా రెండో విడత ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న అన్ని శిబిరాలకు ప్రజలు తరలివచ్చి, కంటి పరీక్షలు చేయించుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి, సంగిల్విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ మాల నర్సింహులు, కౌన్సిలర్లు ఉప్పరి విజయలక్ష్మి, శశికళ , చాకలి నరసింహులు, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ మైబు పాషా, నాయకులు ఖాజా మొయినుద్దీన్, చాకలి హుసేన్, నేసే వెంకటేష్ , ఉప్పరి చందు,మైనార్టీ వక్ఫ్ బోర్డ్ మెంబర్లమాలుద్దీన్, బోయ లక్ష్మన్న,మహిళా నాయకురాలు, రంగు సుమలత ,రంగు సూరి,మునిసిపల్ మేనేజర్ రాజేష్ కుమార్, మెడికల్ ఆఫీసర్ రేష్మ బాను ,స్టాఫ్ నర్సులు,ఆశా కార్యకర్తలు, మెడికల్ సిబ్బంది మరియు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహుజన నాయకత్వాన్ని నిలబెట్టాలి

మల్దకల్ / గట్టు : గద్వాల జిల్లా: కేటీ దొడ్డి మండలంలోని నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్ర సోమవారం 4వ రోజు మండలంలోని చింతలకుంట, సోంపురం,కుచినెర్ల,నందిన్నె గ్రామాల మీదుగా సాగిన ఆత్మగౌరవ పాదయాత్ర మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత గువ్వలదిన్నె తండా, గువ్వలదిన్నె, ఇర్కిచేడు, ఇర్కిచేడు తండా, వెంకటాపురం గ్రామం వరకు కొనసాగింది. అలాగే నడిగడ్డ ఆత్మగౌరవ పాదయాత్రలో భాగంగా సోంపురం కుచినెర్ల గ్రామానికి విచ్చేసిన సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్‌కి గ్రామస్తులు, మహిళామణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. కుచినెర్ల గ్రామ శివారులోని రైతు వ్యవసాయ పొలంలో వేరుశెనగ పంట పొలంలో ఉన్న కూలీలతో గొంగళ్ల కాసేపు ముచ్చటించారు. కుచినెర్ల నుంచి నందిన్నె గ్రామం వరకు ట్రాక్టర్ ను నడిపిన అనంతరం వ్యవసాయ పొలంలో పొలాన్ని ట్రాక్టర్ ద్వారా దుక్కి దున్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న,నాగేష్,వీరేష్, రంగస్వామి, కేటీ దొడ్డి మండల నాయకులు అంజి భీమన్ గౌడ్,ఏసు,ఎల్లేష్,రాము ధరూరు మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు,మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, ప్రేమ్ రాజ్,తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వనం దగ్ధంపై ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు

మల్దకల్ : గద్వాల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ధరూర్ మండల పరిధిలోని పెద్దపాడు గ్రామపంచాయతీ నందు పల్లె ప్రకృతి వనం దగ్ధంపై జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పెద్దపాడు గ్రామస్తులు వెంకటేశ్వర రెడ్డి తండ్రి పీ. నారాయణ రెడ్డి (42) పెద్దపాడు గ్రామం ధరూర్ మండలం నివాసితుడును అయినా నేను రాసుకున్న మనవి ఏమనగా పెద్దపాడు గ్రామపంచాయతీ లోని డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనం దగ్ధమైంది. 15/ 2/2023 మధ్యాహ్నం డంపింగ్ యాడ్ లో చెత్తను గ్రామ పంచాయతీ సిబ్బంది అంటించగా ఆ మంటలు చెలరేగి పక్కనే ఉన్న చెత్త గడ్డి అంటుకుని పల్లె ప్రకృతి వనం కాలిపోయింది. పల్లె ప్రకృతి వనంలో ఉన్న బోరు మోటార్ కి ఉన్న కేబుల్ పైపులు కాలి బూడిదయ్యాయి. చుట్టుపక్కల ఉన్న రైతు పొలాల వైపు మంటలు చెలరేగుతూ పోవడంతో అది చూసిన ఆ గ్రామ సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి అటువైపు గుండా రెండుసార్లు టు వీలర్ బైక్ వేసుకుని చూస్తూ పోయాడు మా గ్రామ సర్పంచ్ అయి ఉండి ఫైర్ ఇంజన్ కి ఫోన్ చేయలేదు. గ్రామ సర్పంచ్ నిర్లక్ష్యం వల్లే పల్లె ప్రకృతి వనం అనేది తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి ఒక ప్రకృతి వనం ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో 19472 గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలను గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో పచ్చదనాన్ని పెంపొందించడానికి రాష్ట్రంలో రూ .116 కోట్ల వ్యాయంతో 19472 పల్లె ప్రకృతి వనాలు నిర్మించబడ్డాయి. పల్లె ప్రకృతి వనాలకు సంబంధించిన ప్రభుత్వం కొన్ని నిబంధనలు తయారు చేసింది. ఒక ఎకరం విస్తీర్ణంలో పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయాలి. 4-5 వేల మొక్కలు నాటాలి. చిట్టడవి మాదిరిగా ఉండాలి.

అహల్లాదాన్ని నింపేలా, సేద తీరేలా పండ్లు సుందరీకరణ మొక్కలు, నీడనిచ్చే చెట్లు మొదలైన నాలుగు రకాల మొక్కలు పెంచాలి. పంచాయతీరాజ్ నిధులతో పల్లె ప్రకృతి వనం చుట్టూ కంచ ఏర్పాటు చేయాలి. రూ.3 లక్షల వరకు ఖర్చుతో గ్రామపంచాయతీ నిధులతో ద్వారం. నామ పలకం ఏర్పాటు చేయాలి.నడకకు ప్రత్యేక దారి ఏర్పాటు చేయాలి. ఇన్ని నిబంధనాలతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అందమైన పల్లె ప్రకృతి వనం కాలి బూడిద అయిపోతుంటే చూస్తూ ఉన్న సర్పంచ్ పై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సొమ్మును వృథాగా బూడిద పాలు చేసిన నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న సర్పంచ్ పై కలెక్టర్ స్పందించి పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

క్వింటాల్ పత్తికి రూ.12 వేలు ఇవ్వాలి



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలని, క్వింటాలుకు రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిలయ్యగౌడ్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్, అంజిలయ్య గౌడ్ మాట్లాడుతూ రైతుల దగ్గర ఉన్న పత్తిని సీసీఐ ద్వారా కొనుగోలు చేయాలని అన్నారు. రైతాంగం వర్షాధార పంటగా పత్తిని సాగు చేసి సాగు ఖర్చులకు ఎకరానికి దాదాపు 50 వేల దాకా పెట్టుబడి పెట్టారని తీరా దిగుబడి మాత్రం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతులకు ముందు నెయ్యి వెనక గొయ్యి మాదిరిగా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం పెట్టుబడులయినా వస్తాయని ఆశిస్తే పతి ధరలు రోజు రోజుకు పడిపోతున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జిల్లాలో ఉన్న మిల్లుల దగ్గర వే బ్రిడ్జి తూకాలలో మోసాలు జరుగుతున్నప్పటికీ జిల్లా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి వే బ్రిడ్జిలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. నిల్వ ఉన్న పత్తి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరుగుతున్న పరిస్థితి ఉందని, అట్టి రైతులను గుర్తించి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయం నరసింహారావుకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో దస్తప్ప, నరసింహ, శంకర్, శివప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, బాలరాం, కాశప్ప, మొగలప్ప, తిమ్మప్ప పాల్గొన్నారు.

భయాన్ని వీడితే విజయం మీ సొంతం



అయిజ : అయిజ పట్టణంలో నిర్వహించిన ఎంబీఆర్ ఫంక్షన్ హాల్ లో పదోతరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ సరిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. వంగీపురం శ్రీనాథాచారి మాట్లాడుతూ పదోతగతి పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో చాలా మంది విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు గురవుతారని ఆయన వివరించారు. అనవసరంగా ఆందోళనకు గురైతే పలు రకాల అనర్థాలకు దారితీస్తోందని హెచ్చరించారు. చిన్నతనం నుంచే భయాన్ని వీడే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పరీక్షల్లో జయాపజయాలను పక్కన బెట్టి ఎలా రాయాలి అనేదానిపై దృష్టిసారించాలన్నారు. భయంతో ఏపని చేసినా ఫలితం ఉండదని, ఉల్లాసంగా, ఉత్సాహంగా, స్వేచ్ఛాయుత వాతారణంలో పనిచేస్తే తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. అనంతరం జడ్పీ చైర్పర్సన్ సరిత మాట్లాడుతూ పరీక్షలంటే పండుగ "నాంటి అహ్లాదరకరమైన వాతారణాన్ని సృష్టించుకొని రాయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ముఖ్యంగా ఏకాగ్రతపై దృష్టిసారించాలన్నారు .ఏకాగ్రతతో దేన్నైనా సాధించవచ్చని సూచించారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అవగాహన సదస్సుకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ దేవన్న, బీఆర్ ఎస్ నాయకుడు నరసింహారెడ్డి, ఎంఈవో నరసింహులు, ప్రైవేటు పాఠశాలల సంఘం మండల అధ్యక్షులు రమేశ్, ఉపాధ్యాయలు కృష్ణ, తిమ్మప్ప, జేపీ.ఎస్తేర్, చాయ దేవి, సన్నీ, రవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



గట్టు : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండలంలోని తారాపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులు నర్సింహులు చికిత్స నిమిత్తం కు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయ నిధి రూ. 24,000ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, గోవిందు పాల్గొన్నారు.